


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

సోమవారం 4-8-2025 పేజీలు : 7


# బనకచర్ల ప్రాజెక్టును అన్ని దశలలో అడ్డుకుంటాం



- 968టీఎంసీల నీటి వాటా వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం
- తుమ్మిడి హెట్టి,ఇచ్ఛం పల్లి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపడతాం
- కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరా కూడా నీటిని సరఫరా చేయలేదు
- రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

వివరాలు 5లో...

## సింగరేణిలో పెరిగిన అధికార పార్టీ ఆదిపత్యం

- కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న యాజమాన్యం
- హామీలను విస్మరించిన గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు
- టీబీజీకేఎస్ ఇంచార్జ్,మాజీ మంత్రి కొప్పుల

వివరాలు 4లో...

**గోదావరిఖని , ఆగస్టు 3(ప్రజా జ్యోతి) :** సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగి మంత్రులు,ఎమ్మెల్యేలు ఆధిపత్యం చెలాయిస్తున్నారని టీబీజీకేఎస్ ఇన్చార్జ్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు.ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టీబీజీకేస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ యూనియన్ నాయకులను లక్ష్యంగా చేసుకొని కుట్రలు జరుగుతున్నాయని,సింగరేణిలో 9 నెలల తర్వాత జూలై 30,31తేదీలలో నిర్వహించిన మెడికల్ బోర్డుకు హాజరైన 55 మంది ఉద్యోగుల్లో కేవలం 5గురిని మాత్రమే అన్ఫిట్ చేయడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.




## హెూటల్స్,చికెన్ సెంటర్లలపై మున్సిపల్ అధికారులు తనిఖీలు,జరిమానాలు

7

- వ్యాపార యజమానులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి
- కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్





## భూ తగాదాలతో వృద్ధుడి హత్య

**మల్లాపూర్ ఆగస్టు 03,ప్రజాజ్యోతి:** భూ తగాదాలతో వృద్ధుడు హత్యకు గురైన ఘటన మండలంలోని వేంపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..వేంపల్లి గ్రామానికి చెందిన సఖినపల్లి కాశీం(60) కి ఇద్దరు కుమారులు పెద్ద కొడుకు లక్ష్మీ నర్సయ్య, చిన్న కొడుకు సాయిలు ఉన్నారు.

వివరాలు 5లో...

# 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు జారీ

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి
- బనకచర్ల ప్రాజెక్టు ను అన్ని దశలలో అడ్డుకుంటాం..
- షా నగర్లో రేషన్ కార్డు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు



రామడుగు,ఆగస్టు 3(ప్రజా జ్యోతి): ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతనంగా 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం రామడుగు మండలం షా నగర్ గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు,బీసి రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ లు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అనంతరం ఈ సందర్భంగా పౌరసరఫరాల భారీ నీటి పాదాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,సమర్థత మారు పేరు తుమ్మల నాగేశ్వర రావు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులుగా రావడం అదృష్టమని అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడంలో రవాణాశాఖ మంత్రి పూర్ణం ప్రభాకర్ కృషి ఎంతగానో ఉందని అన్నారు. స్వతంత్ర భారత దేశంలో మొదటిసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత సాధించడంలో మన ప్రభాకర్ కృషి చేశారని అన్నారు.తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుందని, గోదావరి వాటర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు.ప్రభుత్వ అభ్యంతరాల మేరకు ఆ ప్రతిపాదనను తిరస్కరించడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో గోదావరి జలాల ట్రిబ్యునల్, ఏపీ పునర్విభజన చట్టం కు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో, న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై సుప్రీంకోర్టు జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెట్టామని తెలిపారు. 3 బ్యారేజీలు ఫౌండేషన్ బలహీనంగా ఉందని, అక్కడ నీరు నిల్వ చేస్తే 44 ఊర్లు , భద్రాచలం కొట్టుకొని పోతాయని ఎన్.డి.ఎస్.ఏ రిపోర్ట్ అందించిందని అన్నారు.3 బ్యారేజీల మరమ్మత్తు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దొడ్డు బియ్యం సరఫరా చేసేదని, ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు రాష్ట్ర వ్యాప్తంగా జారీ చేశామని ప్రస్తుతం 98 లక్షల 58 వేల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో ప్రాంతంలో అదనంగా నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి అదనంగా నిరు పేదలకు రేషన్ అందిస్తున్నామని అన్నారు. దేశంలో ఎక్కడా కూడా 84% జనాభా కు ఉచితంగా సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గతంలో విధ్వంసం జరిగిన పాలనను గత 20 నెలల కాలంలో గాడిలో పెట్టున్నామని అన్నారు. నీటిపారుదల శాఖ లో 10 వేల కోట్ల విద్యుత్ బకాయిల, 40 వేల కోట్ల బిల్స్ బకాయి పెట్టారని అన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేర్చే దిశగా శక్తి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి ఆశీర్వాదం అందించాలని కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఏ పని ఉన్నా తాను తీసుకురుతూనని అన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట సాగు చేయాలని, రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని అన్నారు. వరి, పత్తి, మిర్చి పంటలతో రైతులకు నష్టం వస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం దేశం లక్షల కోట్లు ఖర్చు చేసి ఆయిల్ కొంటున్నామని, సిద్దిపేట జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నూతన రేషన్ కార్డుల జారీ తో పాటు ప్రస్తుతం ఉన్న కార్డులలో నూతన సభ్యుల నమోదు జరుగుతుందని అన్నారు.9 రోజుల వ్యవధిలో 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నమోదు చేసి రైతు పండుగ చేశామని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని అన్నారు. శ్రావణ మాసంలో రేషన్ కార్డుల పంపిణీ పండుగ జరుగుతుందని అన్నారు. మహిళలు ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం చేస్తే 200 కోట్ల జీరో టికెట్లు జారీ చేసి 6680 కోట్లు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. గురుకులాలో 40 శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంచామని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ,ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి, ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో పేదల సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని అన్నారు. వ్యవసాయం పై ప్రజలు అధికంగా ఆధారపడి ఉంటారని అన్నారు. వెల్గటూర్, ధర్మారం చివరి ఆయకట్టు నీరు వచ్చేలా ప్లాన్ చేయాలని అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం సరఫరా , రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్, అదనపు కలెక్టర్ పమేలా సత్పతి మహిళా కమిషన్ రాష్ట్ర చైర్మన్ నేరెళ్ల శారద ఏఎంసీ చైర్మన్ బొమ్మర వేణి తిరుమల తిరుపతి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ పార్టీ సీనియర్ నాయకులు ఊటుకూరు నరేందర్ రెడ్డి..సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



కోనరావుపేట:ఆగస్టు.3(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో ఎస్సై ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించరూ ఈ సందర్భంగా ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనలు నడిపి ప్రమాదాలకు కారణం అయినట్లయితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు,తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారసు చేయడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు,ట్రాఫిక్ నిబంధనలు,రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారి తల్లదండ్రులు బాధ్యత వహించాలనీ హెచ్చరించారు. వాహనదారులు, రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ నాయకులు సిద్ధం

**కాంగ్రెస్ పార్టీ బలపరిచే అభ్యర్థులకు అండగా ఉంటాం.......**

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్**



తంగళ్ళపల్లి, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి): తంగళ్ళపల్లి మండలంలోని అంకిరెడ్డి పల్లె, తాడూరు గ్రామాలలో కాంగ్రెస్ గ్రామశాఖ సమావేశాలు నిర్వహించారు. గ్రామశాఖ అధ్యక్షులు కల్లెం మధు, నేరెళ్ల నరసింగం గౌడ్, రెడ్డి మల్ల సుధాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జలగం ప్రవీణ్ హాజరై మాట్లాడుతూ స్థానిక ఎన్నికల కోసం రిజర్వేషన్ల పరంగా అభ్యర్థులను అన్ని విధాలుగా సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను, ప్రజా సంక్షేమాన్ని 18 నెలల్లో ప్రభుత్వం చేసిన పనులను వివరించి,గ్రామంలోని ఇతరత్రా సమస్యలను నోట్ చేసుకొని అధికారుల దృష్టికి తీసుకెళతామని వివరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచే అభ్యర్థులకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు పూర్మాణి లింగారెడ్డి, , మునిగేల రాజు, మచ్చ శ్రీనివాస్, కట్కూరి రాజశేఖర్, శ్రీకాంత్ గౌడ్,చుక్క రాజశేఖర్, ప్రశాంత్, జలంధర్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్



చొప్పదండి, ఆగస్టు3(ప్రజా జ్యోతి): ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అపహాస్యం చేస్తున్నదని బిఆర్ఎస్ యువజన విభాగం చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జ్ బందారపు అజయ్ కుమార్ అన్నారు. రైతులు వర్షాలు లేక సాగునీటికి ఇబ్బంది పడుతున్నారని, నీళ్లు విడుదల చేయమని అడిగితే అరెస్టు చేయడం బాధాకరమని అన్నారు. ముందస్తు అరెస్టులతో గొంతు నొక్కుతున్నారని చెప్పారు. ఆదివారం అరెస్టు అయ్యి విడుదల అయిన వారిలో బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గంగారెడ్డి, మహేష్, వెంకటరమణారెడ్డి, చంటిబాబు, మధు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయానికి 30 వేల మకర తోరణం విరాళం



**కొనరావుపేట: ఆగస్టు.3(ప్రజా జ్యోతి):** మండలంలోని కొలనూరు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ ఆలయానికి కొలనూర్ గ్రామానికి చెందిన అనంతుల శ్రీనివాస్-లలిత దంపతులు 30.వేల విలువగల మకర తోరణం తో పాటు గండ దీపాలు మరియు గంట విరాళం అందజేశారు విరాళం అందజేసిన శ్రీనివాస్ దంపతులకు పోచమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## 120 గ్రాముల గంజాయి స్వాధీనం

### గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

**ఎస్సై ఉపేంద్ర చారి**

**తంగళ్ళపల్లి, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి పోలీస్ వారికి నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై ఉపేంద్ర చారి తన సిబ్బంది తో కలిసి తంగళ్ళపల్లి గ్రామ శివారు వద్ద కు వెళ్లగా అక్కడ ఇద్దరు వ్యక్తులు గంజాయి అమ్ముతుండగా వారిని పట్టుకుని విచారించగా వారి పేర్లు. ఎండి సమీర్, ముస్లిం, గ్రామం బద్దెనపల్లి, . తంగళ్ళపల్లి రాజేష్, కులం అవుసుల, గ్రామం బద్దెనపల్లి గ్రామానికి చెందిన వారి వద్ద నుండి 120 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఉపేంద్ర చారి తెలిపారు.

## ఆర్యవైశ్య సంఘాల కార్యవర్గాలు



**చొప్పదండి, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం కార్యవర్గాలకు ఎన్నికలు నిర్వహించారు.మండల,పట్టణ, యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గా తొడుపునూరి సత్యనారాయణ, బోనగిరి చంద్రశేఖర్, కటకం సాయిరాం లు ఎన్నికయ్యారు. మండల ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి గా పెద్ది గోపికృష్ణ, కోశాధికారి గా తాటి పెల్లి శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి గా తొడుపునూరి సందీప్, కోశాధికారి గా సముద్రాల రాజు, యువజన ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి గా తాటి పెల్లి మణి సాయి, కోశాధికారి గా సిరిపురం సాయి విక్రాంత్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి గా కటకం భూమయ్య , సహాయ ఎన్నికల అధికారి గా తాటికొండ శ్రీనివాస్ భాద్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కన్న కృష్ణ , కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం , కోశాధికారి పడకంటి శ్రీనివాస్, రాష్ట్ర మహాసభ కార్యవర్గ సభ్యులు శివనాథుని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

**జమ్మికుంట, ఆగస్టు 3 (ప్రజాజ్యోతి) :** జమ్మికుంట పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 1 వ తేదీ రాత్రి సుమారు 11 గంటల ప్రాంతంలో జమ్మికుంట బస్టాండ్ నుండి దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్ తమ మిత్రులైన బత్తిని శ్రీకాంత్, కొమురవెల్లి శివకృష్ణ లతో కలిసి ఫంక్షన్ వెళ్లి వస్తూ పోలీస్ స్టేషన్ వద్ద ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లో డిన్నర్ చేయడానికి వెళుతున్న క్రమంలో సాయిని రవి అనే వ్యక్తి మాకు అడ్డుగా వచ్చి నాన బూతులు తిడుతూ కులం పేరుతో దూషిస్తూ చంపుతానని బెదిరించాడని ఆకినపల్లి శ్యామ్ ఫిర్యాదు చేయగా రవి పైన ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# పూర్వ విద్యార్థుల నుంచి గురువుకు ఘన సన్మానం



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం జెడ్పీహెచ్ఎస్ స్కూల్ 1986-87 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులుతమ గురువు శంకరయ్య ని ఘనంగా సన్మానించారు. విద్యార్థుల మనసుల్లో చెరగని ముద్ర వేసిన శంకరయ్య సార్‌కు గుర్తుగా, వారు ఈ రోజు ఆయన నివాసానికి వెళ్లి శాలువా కప్పి, కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానం నిర్వహించారు...కేక్ కటింగ్ నిర్వహించి పూర్వ విద్యార్థులంతా సంబరాలు జరుపుకున్నారు..ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ %-% "గురువు ఆశీస్సులే మాకు మార్గదర్శకంగా నిలిచాయి అన్నారు. స్నేహితుల దినోత్సవాన్ని మంచి సంకల్పంతో గురువును సన్మానించడానికే వినియోగించుకున్నాం" అని పేర్కొన్నారు....ఈ కార్యక్రమంలో కందుల పోచం,అలీ బాబు,హఫీజోద్దీన్ ,కందుల సత్యనారాయణ,ఆర్. రవిందర్ రావ్,ఎల్ల శేషు,ఎండీ మొయినొద్దీన్,ఉప్పుల్ రావ్,హేమంత్ కృష్ణ, బి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రేషన్ కార్డుల పంపిణీ

### మంత్రులు పొన్నం,తుమ్మల,ఉత్తమ్ లకు స్వాగతం పలికిన ప్రణవ్



**జమ్మికుంట,ఆగస్టు03 ( ప్రజాజ్యోతి ):** చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని,పదేళ్ల నిరీక్షణకు 18 నెలల్లో పరిష్కారం చూపించామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం రోజున మానకొండూర్ నియోజకవర్గంలోని శంకరపట్నం మండలంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రులకు హెలిప్యాడ్ వద్ద సాదరంగా స్వాగతం పలికారు ప్రణవ్.ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉండాలని నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియా ప్రారంభించిందని ఇది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వంతో మాత్రమే సాధ్యమని,ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు.సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందజేస్తామని తెలిపారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

### ఒక్కటైన 2003 పదవ తరగతి బ్యాచ్



**ఇల్లందకుంట,ఆగస్టు03 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందుకుంట పాఠశాలలో చదివిన 2003 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని చిన్న కోమటిపల్లి లో స్వయంభు లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. కేక్ కట్ చేసి ఫ్రెండ్షిప్ డే బ్యాండ్ల ని ఒకరికొకరు అందించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిత్రులకు ఎవరికి కష్టమొచ్చినా ఒకరికొకరు తోడునీడగా ఉంటూ కష్టసుఖాల్లో పలుపంచుకుంటూ స్నేహితుల అండగా నిలవాలని తెలిపారు. కన్నా తల్లిదండ్రులకు తోడబుట్టిన అన్నదమ్ములకు చెప్పుకోలేని ఎన్నో విషయాలు మిత్రులతో మాత్రమే చెప్పు కుంటామని జీవితంలో స్నేహితులు ఒక మధుర జ్ఞాపకం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కందాల సురేష్, దేవ ప్రకాష్, అప్పల పున్నం చందర్, కందాల వేణు, రావుల రాజు, వెంగల లక్ష్మణ్, పైడిమల్ల రాజేందర్, పూరెల్ల చంద్రమౌళి, మేకల నరేష్, సానవేన శ్రీనివాస్, మాదాసు సురేష్, గణేష్, రాజేందర్, రవీందర్, రావుల కుమార్, చింతల ఐలయ్య, రావుల కనకరాజు మిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు ఏకం కావాలి

### పార్టీలకతీతంగా ఎన్నికల్లో గెలిపించుకోవాలి



**జమ్మికుంట,ఆగస్టు03( ప్రజాజ్యోతి ):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలకతీతంగా మున్నూరు కాపు కుల సోదరులను గెలిపించుకోవాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొనగంటి మల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షులు పొన్నగంటి సంపత్ అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణంలో దుబ్బ మల్లన్న దేవస్థానం ఆవరణలో మున్నూరు కాపు కుల బంధువుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పొనగంటి మల్లయ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు ఏ బూసి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తోట లక్ష్మణ్ , పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎల్ల రాజేందర్ లను ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు కుల బాంధవులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్ , నాయకులు ఆకుల రాజేందర్ పటేల్ పటేల్, పొనగంటి సారంగం, కాసర్ల రాములు, మద్రి అవినాష్, పంతాటి రవీందర్ , మద్రి తిరుపతి , పొనగంటి రవీందర్, పొనగంటి శ్రీధర్ , చంద మహేందర్, ఆకుల పోశయ్య, పూరెల్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పెరిగిన అధికార పార్టీ ఆదిపత్యం

**-కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న యాజమాన్యం**

**- హామీలను విస్మరించిన గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు - టీబీజీకేఎస్ ఇంచార్జ్,మాజీ మంత్రి కొప్పుల**




**గోదావరిఖని , ఆగస్టు 3(ప్రజా జ్యోతి) :** సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగి మంత్రులు,ఎమ్మెల్యేలు ఆధిపత్యం చెలాయిస్తున్నారని టీబీజీకేఎస్ ఇన్చార్జ్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శించారు.ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలోని టీబీజీకేస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తమ యూనియన్ నాయకులనులక్ష్యంగాచేసుకొనికుట్రలుజరుగుతున్నాయని,సింగరేణిలో 9 నెలల తర్వాత జూలై 30,31తేదీలలో నిర్వహించిన మెడికల్ బోర్డు కు హాజరైన 55 మంది ఉద్యోగుల్లో కేవలం 5గురిని మాత్రమే అన్ఫిట్ చేయడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.మైనింగ్ స్టాప్ ఉద్యోగులకు సూటబుల్ జాబ్ పేరుతో జనరల్ అసిస్టెంట్ పోస్టుల్లో నియమించడం గుర్తింపు ప్రాతినిధ్యసంఘాలవైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మెడికల్ బోర్డులో 80 శాతం కార్మికులను అన్ఫిట్ చేశార ని,19 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారని గుర్తు చేశారు.రాజకీయ ఒత్తిడితో ట్రాన్స్ఫర్ అయిన టీబీజీకేస్ నాయకుల బదిలీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మందమర్రి ఏరియాలో జరిగిన ప్రమాదంలో ఎస్డిఎల్ యాక్టింగ్ ఆపరేటర్ రాచపల్లి శ్రావణ్ కుమార్ మృతి చెందడం దురదృష్టకరమన్నారు.యాజమాన్యంరక్షణచర్యలుపాటించకపోవడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు.ఎన్నికల ముందు 100 శాతం అన్ఫిట్ చేస్తామని ఏఐటియుసి,ఐ ఎన్ టి యు సి నాయకులు హామీ ఇచ్చి కార్మికులను మోసం చేశారని ఆగ్రహంవ్యక్తంచేశారు.మెడికల్బోర్డునుపునఃసమీక్షించాలని,హాజరైన ఉద్యోగులందరినీ అన్ఫిట్ చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడతామని ఈశ్వర్ హెచ్చరించారు.విలేకరుల ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్,పుట్ట మధు,నాయకులు మిర్యాల రాజిరెడ్డి,సురేందర్ రెడ్డి,మాదాసు రామమూర్తి,నూనెకొమురయ్య,వడ్డేపల్లిశంకర్,నాగెల్లిసాంబయ్య, మేడిపల్లి సంపత్,చెల్పూరి సతీష్,మాకు రమేష్,అన్వేష్ రెడ్డి,పాశం శ్రీనివాస్ రెడ్డి,ముదంనపల్లి రాజేశం,ఇందురి సత్యనారాయణ,చిలకలపల్లి శ్రీనివాస్,చల్లా రవీందర్ రెడ్డి,దూట శేషగిరి,కొండ్ర అంజయ్య,వాసర్ల జోసెఫ్,బొడ్డు రమేష్,రొడ్డ సంపత్,పులిపాక శంకర్,మీసరాజు,మురళి పాల్గొన్నారు.

# పరిహారం అడిగితే పోలీస్ స్టేషన్ కు పంపారు

**- ఏడాది దాటిన హామీ నెరవేర్చని ఎమ్మెల్యే అంటూ రైతు ఆగ్రహం**

**- మంత్రుల పర్యటనతో ముందస్తు భూ బాధితుల అరెస్టు**

**- ఇదెక్కడి న్యాయం అంటూ ప్రభుత్వంపై ఆగ్రహం**




**రామడుగు,ఆగస్టు 2 (ప్రజా జ్యోతి) :** భూ పరిహారం అడిగితే పోలీస్ స్టేషన్కు పంపారని రైతు ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశాడు.వివరాల్లోకి వెళితే.... రామడుగు మండలం కేంద్రంలో మోతే వాగు పై నిర్మించిన వంతెనకు స్థానిక రైతులైన కడారి బీరయ్య, మొగిలి కనకయ్య లు తమ భూములను కోల్పోయారు. పరిహారం 15 రోజులలో ఇస్తానని స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భూ నిర్వాసితులకు హామీ ఇచ్చిన నేటికి నయా పైసా ఇయ్యలేదని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం మంత్రుల పర్యటన ఉన్నందున తమ పరిహారం మీరైనా ఇప్పించండి అని అడిగేందుకు వెళుతున్న రైతులను అడ్డుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు.ఈ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేసి 15 రోజులలో నష్టపరిహారం ఇస్తామని హామీ ఇచ్చి నేటికి నయా పైసా ఇవ్వకుండా మమ్ములను అరిగోస పెడుతున్నారని భావోద్వేగానికి గురయ్యారు. ప్రభుత్వ నుండి నిధులు మంజూరు చేశామని పత్రికల్లో వార్తలు రాయించుకున్నారే తప్ప నేటికీ డబ్బులు ఇవ్వకుండా జిల్లా కలెక్టర్కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం ఏమీ లేకుండా పోయిందని కన్నీటి పర్యంతం అయ్యారు.ఇప్పటికైనా స్పందించి మా నష్టపరిహారం ఇవ్వాలని లేనియెడల ఆత్మహత్య శరణ్యమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సింగరేణి ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**గోదావరిఖని , ఆగస్టు 3(ప్రజా జ్యోతి) :** గోదావరిఖని సింగరేణి ఆర్జీవన్ ఏరియాలో నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ఆదివారం గోదావరిఖని సింగరేణిఏరియాఆసుపత్రిలోసింగరేణి యాజమాన్యం,హైదరాబాద్ కేర్ ఆస్పత్రి సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి అర్జీ1 జిఎం డి.లలిత్ కుమార్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ యన్.బలరాం ఆదేశాల మేరకు ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య,సంక్షేమం కోసంఉచితవైద్యశిబిరాన్నిఏర్పాటుచేశామని,కార్డియాలాజిస్ట్,న్యూరాలాజిస్ట్,మెడికల్ గాస్టోలాజిస్ట్,యురోలాజిస్ట్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారని,సుమారు 400 మందికి హాజరైనట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం ఆంజనేయ ప్రసాద్,ఏఐటీయుసి బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోషం,నాయకులు మహేష్,ఏసిఏంఓ డా.అంబిక,ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడ్డి,డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణు,సీనియర్ పిఓలు శ్రీనివాస్,ఫిరోజ్ ఖాన్,బంజారా హిల్స్లోని కేర్ హాస్పిటల్స్ వైద్యులడాక్టర్ ఎ.ఎస్.వి.నారాయణ రావు,సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్,డాక్టర్సందేశ్నానిసెట్టి,కన్సల్టెంట్న్యూరాలజిస్ట్,డాక్టర్.ఎం.పి.వి.సుమన్,కన్సల్టెంట్న్యూరాలజిస్ట్,డాక్టర్ఎస్.జగదీశ్వర్,కన్సల్టెంట్గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్,డాక్టర్ ఎన్.భాస్కర్ రెడ్డి కన్సల్టెంట్ యూరాలజిస్ట్ అధికారులు పాల్గొన్నారు.

# భాషా పండితుల పదోన్నతులకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ఆర్.యు.పి.పి.టి అధ్యక్షులు ఎండి అబ్దుల్లా**



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 03 ,ప్రజాజ్యోతి:** భాషా పండితులకు పదోన్నతులకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని త్వరలోనే పదోన్నతులు కల్పిస్తుందని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అబ్దుల్లా అన్నారు,ఆదివారం కరీంనగర్ లోని కేకే హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఆర్.యు.పి.పి.టిలో నూతన సభ్యత నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అబ్దుల్లా హాజరయ్యారు,ఈ సందర్భంగా ఆయన సంఘంలో సభ్యత్వం స్వీకరించిన నూతన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు,రాష్ట్రంలో ఎనిమిది వందల మంది భాషా పండితుల పోస్టులు ఉన్నతికరణకు ఫైలును ప్రభుత్వానికి పంపించుటకు కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి నాగుల బిక్షపతి, మధుసూదన్ రెడ్డి, గోపాల్, ఎండి జహంగీర్,స్వామి,సునీత, బాల్ రెడ్డి, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు
.

# అయ్యప్ప దీక్ష మండల కమిటీ ఎన్నిక



**ఎల్లారెడ్డిపేట, ఆగస్టు3 (ప్రజాజ్యోతి):** అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జాతీయ అధ్యక్షుడు దేశ్ పాండ్ ఆదేశాలమేరకు ఎల్లారెడ్డిపేట మండల కమిటీని రాష్ట్ర గౌరవ సలహాదారులు ముస్తాబాద్ రాజు గురుస్వామి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా చకిలం మధు, ఉపాధ్యక్షులుగా శ్రీరామోజు భాస్కర్, అచ్చ రవి, ప్రధాన కార్యదర్శిగా శ్రీ రామోజు దేవరాజు, కోశాధికారిగా గుర్రాల చంద్రమోహన్ రెడ్డి, కన్వీనర్ గా శ్రీరామోజు శేఖర్, ప్రచార కార్యదర్శిగా పెంజర్ల శ్రీనివాస్ యాదవ్, సహాయ కార్యదర్శిగా కందుకూరి రవి, దూస శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులుగా నాగల్లీ ఇంద్రారెడ్డి, చిదుర చంద్రం, గౌరవ సలహాదారులుగా ఉచ్చిడి గోపాల్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ప్రచార కార్యదర్శి పందిళ్ళ శ్రీనివాస్ గురు స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి లక్ష్మీనారాయణ, ముక్కెర రాజు గౌడ్, భూక్య రాములు, అయ్యప్ప మాల దారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగే బిజెపి సభను జయప్రదం చేయండి

**జిల్లా ఉపాధ్యక్షురాలు కాసగోని నిర్మల దేవి**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 3:** ఈనెల 5 మంగళవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రానికి నూతనంగా బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన ఎన్ రామచంద్ర రావు వస్తున్నట్లు ఆమె తెలిపారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిజెపి మండల కన్వీనర్ ముల్కోజు వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో గల బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు సల్ల చంద్రమౌళి ఎండి రఫీక్ రాగుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్ల ప్రాజెక్టును అన్ని దశలలో అడ్డుకుంటాం

**968టీఎంసీల నీటి వాటా వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం**

**తుమ్మిడి హెట్టి,ఇచ్చం పల్లి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపడతాం**

**కాళేశ్వరం ద్వారా ఒక్క ఎకరా కూడా నీటిని సరఫరా చేయలేదు**

**రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**గోదావరిఖని , ఆగస్టు 3(ప్రజా జ్యోతి):**
గోదావరి నదిలో తెలంగాణ రాష్ట్రానికి ఉన్న 968 టీఎంసీల నీటి వాటా సంపూర్ణంగా వినియోగించు కునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం అంతర్గాం మండలంలోని గోలివాడ వద్ద రామగుండం ఎత్తిపోతల పథకాన్ని రాష్ట్ర నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,రాష్ట్ర ఐటీ,పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు,ప్రభుత్వ సలహా హర్కర వేణుగోపాల్,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం,చింతకుంట విజయ రమణారావుతో కలిసి ప్రారంభించారు.అనంతరం అక్కడ అంబేద్కర్ చౌరస్తా లోని మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కృషి మేరకు రామగుండం ఎత్తిపోతల పథకాన్ని ప్రభుత్వం పూర్తి చేసిందన్నారు.పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేసేందుకు రూ.కోటీ పది లక్షలు రూపాయలు మంజూరు చేశామన్నారు.రామగుండం ఎత్తిపోతల పథకం ద్వారా 75 కోట్లు ఖర్చు చేసి అంతర్గాం,ముర్మూరు, బ్రాహ్మణ పల్లి,ఎల్లంపల్లి సోమనపల్లి,మద్దిరాల,తొట్యాల పురం తదితర గ్రామాలకు 17 ఎల్ ద్వారా కుక్కల గూడూరు,నిట్టూరు గ్రామాలకు మొత్తం 13 వేల పైగా ఎకరాలకు నీరు చేరుతుందన్నారు.స్వతంత్ర దేశంలో మొదటిసారి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించామని,తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తుందని,గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డు నుంచి సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి స్పష్టం చేశారు.ఏపీ పునర్విభజన చట్టం,నీటి హక్కులకు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని ఆరోపించారు.దీనిని అన్ని వేదికలలో న్యాయ పరంగా తమ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన మంథని నియోజకవర్గం,పెద్దపల్లి జిల్లాకు ఒక ఎకరాకు నీరు ఆందించలేదని ఆక్షేపించారు. జస్టిస్ ఘోష్ అందించిన నివేదికను క్యాబినెట్ ముందు పెడతామని తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో గత ప్రభుత్వం లక్ష కోట్లు వృథా చేసిందని విమర్శించారు. 3బ్యారేజీల మరమ్మతకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.





వ్యవసాయ శాఖ,నీటీ పారుదల ప్రాజెక్టు సమన్వయంతో 3 బ్యారేజీలు నిరూపయోగంగా ఉండగా గత సంవత్సరం రికార్డు స్థాయిలో 2 కోట్ల 81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందన్నారు.గోదావరి నది పై తెలంగాణ ప్రాంతానికి కేటాయించిన 968 టిఎంసీల నీరు పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా ప్రాజెక్టుల నిర్మాణం చేస్తామన్నారు.గోదావరి నది పరివాహక ప్రాంతంలోని మంథని రామగుండం,పెద్దపల్లికి సాగు నీరు ఆందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.తుమ్మిడిహెట్టి దగ్గర బ్యారేజి నిర్మాణం పునః ప్రారంభం చేసి పూర్తి చేస్తామని, ఇచ్చంపల్లి వద్ద కూడా మరో ప్రాజెక్టు నిర్మిస్తామన్నారు.ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు రూ.13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల సన్న బియ్యం సరఫరా,ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామన్నారు.8 లక్షల 60 వేల నూతన రేషన్ కార్డుల జారీ చేశామని, రామగుండంలో అదనంగా 6500 నూతన రేషన్ కార్డులు మంజూరు చేశామన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రజలకు నాయకులు ఇచ్చిన హామీల అమలు మేరకు ఉమ్మడి జిల్లా మంత్రిగా తన వంతు కృషి చేస్తామన్నారు.రేషన్ కార్డులు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ ఇండ్లు,అర్హులందరికీ పంపిణీ చేస్తామన్నారు.

**గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తున్నాంమంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

మహిళల అభివృద్ధి కోసం గతంలో ఉమ్మడి రాష్ట్రంలో లక్షాధికారుల చేయాలని లక్ష్యంతో పని చేశామని,ఇపుడు మహిళ లను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాం.బండ్లవాగు ప్రాజెక్టు నిర్మాణం కోసం గతంలో అనేక ధర్నాలు చేశాం.గత ప్రభుత్వాల తప్పిదాలను సరి చేస్తున్నాం.కాళేశ్వరం ప్రాజెక్టు లో రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి ఈ ప్రాంతంలో ఒక ఎకరా కు సాగు నీరు ఇవ్వలేదు.టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగు నీరు స్థిరికరణ కోసం పత్తిపాక రిజర్వాయర్ ఎన్ని కోట్ల ఖర్చు చేసైనా నిర్మిస్తాం.రూ.కోటిన్నర నిధులు మంజూరు చేసే సర్వేకు ఆదేశాలు జారీ చేస్తాం.పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం వల్ల 2 లక్షల 40 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ,10 వేల ఎకరాల నూతన ఆయకట్టు సృష్టించేందుకు అవకాశం ఉంది.ప్రస్తుతం రైతులు అధిక ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ఆయిల్ పామ్ విస్తరణ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. రామగుండం ఎన్టిపిసి,సింగరేణి, ఆర్.ఎఫ్.సి. ఎల్,కేశారాం సిమెంట్ వంటి పరిశ్రమలు ఉన్నాయని,ఇక్కడ ప్రైవేట్ పరిశ్రమల స్థాపన కోసం ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేస్తాం. ప్రస్తుతం స్థానికంగా అందుబాటులో ఉన్న సింగరేణి,ప్రభుత్వ భూములను రెగ్యులరైజేషన్ చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మిస్తాం.లారీ యాజమాన్యులకు ఉన్న సమ స్యల పరిష్కారానికి రిపోర్ట్ అందించాలని కలెక్టరుకు సూచించారు. రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి కృషి చేస్తాం.

**గోదావరిఖని ఆర్టీసీ బస్టాండ్ ను మరింత అభివృద్ధి చేస్తాం మంత్రి పొన్నం ప్రభాకర్**

గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.ప్రతి నీటి చుక్కను ఉత్తర తెలంగాణ ప్రాంతాలు వాడుకునేలా ప్రణాళికలు చేయాలి.రామగుండం ఎమ్మెల్యే కోరిక మేరకు స్థానిక బస్ స్టాండ్ అభివృద్ధికి చర్యలు తీసుకొంటాం. రామగుండం లో పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేయాలి రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ప్రజల చిరకాల వాంచ అయిన రామగుండం ఎత్తిపోతల పథకం ప్రారంభం చాలా సంతోషంగా ఉందని,రామగుండంలో 800 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మించాలి.స్థానికంగా ధాన్యం నిల్వ చేసేందుకు అదనపు గోడౌన్లు మంజూరు చేయాలి.స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక పారిశ్రామిక వార్డు ఏర్పాటు చేయాలి.మరో 20 వేల మెట్రిక్ టన్నుల యూరియా మంజూరు చేయాలి.

## సూర్య దేవాలయం లో పల్లకి సేవ



**జగిత్యాల, ఆగస్ట్ 03, ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టణంలోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య దనవంతరిఆలయంలో2025ఆగస్ట్ 3 ఆదివారం రోజున శ్రావణ మాసం, శుక్ల పక్షం, నవమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు.ఆదివారం %-% సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్లఆరోగ్యము,ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయనివిశ్వాసంఉంది.తదియపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు యిట్టి కార్యక్రమములో ఫౌండర్ ,ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, గౌరవ అధ్యక్షులు నాయిని విద్యాసాగర్ రావు, ధర్మకర్తలు భారతాల రాజసాగర్, పెద్ది శ్రీనివాస్ మరియురమేష్, ఉమాపతి, రాజేష్,అర్చకులు నాగరాజు,తదితరభక్తులు, మాత లు పాల్గొన్నారు.

## భూ తగాదాలతో వృద్ధుడి హత్య





**మల్లాపూర్ ఆగస్టు 03,ప్రజాజ్యోతి:**
భూ తగాదాలతో వృద్ధుడు హత్యకు గురైన ఘటన మండలంలోని వేంపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం..వేంపల్లి గ్రామానికి చెందిన సఖినపల్లి కాశీం(60) కి ఇద్దరు కుమారులు పెద్ద కొడుకు లక్ష్మీ నర్సయ్య, చిన్న కొడుకు సాయిలు ఉన్నారు. కాగా గత కొంతకాలంగా నెలకొకరు బాగోగులు చూసుకుంటున్నారు. సఖినపెల్లి కాశీం శనివారం రాత్రి పెద్ద కొడుకు లక్ష్మీ నర్సయ్య ఇంటివద్ద భోజనం చేసి తన పాత ఇంటికి వెళుతున్న క్రమంలో మార్గమధ్యంలో ఇద్దరు వ్యక్తులు దాడిచేసి దారుణంగా హత్యచేసారు. సంఘటన స్థలాన్ని మెట్పల్లి సిఐ అనిల్ కుమార్, మల్లాపూర్ ఎస్ఐ రాజు పరిశీలించారు. భూ తగాదాల కారణంగానే తన తండ్రిని హత్య చేసారని మృతుడు కాశీం నివాసం వుంటున్న ఇంటి వద్ద గల నాలుగుంటల భూమి కి సంబంధించి గతంలో పలుమార్లు గొడవలు జరిగాయని పాత కక్షలతోనే ఆ భూమిని కొనుగోలు చేసిన నానం హనుమండ్లు, నానం రాకేష్ తన తండ్రి కాశీం ను హతమార్చారని పెద్దకొడుకు లక్ష్మీ నర్సయ్య ఫిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మృతి చెందిన మున్సిపల్ కార్మికులకి ఆర్థిక సాయం అందించిన తోటి సిబ్బంది



సుల్తానాబాద్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి): ఇటీవలే పురుగుల మందు తాగి మృతిచెందిన సుల్తానాబాద్ మున్సిపల్ సఫాయి కార్మికుడు మామిడిపల్లి ప్రవీణ్ కు ఆదివారం తన తోటి సుల్తానాబాద్ తోటి మున్సిపల్ సిబ్బంది 20 వేల ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్న మున్సిపల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో శనిటైజర్ సిబ్బంది న్యాతరి రాజు,శ్రీనివాస్ లక్ష్మణ్ సురేష్ నర్సింగ్ సుమన్ తోటి మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## బావిలోకి దూకి వృద్ధురాలి ఆత్మహత్య

చొప్పదండి, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి): చొప్పదండి మండలం చిట్యాలపల్లికి చెందిన రావల్లి అనసూయ (65) శనివారం రాత్రి వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గత నాలుగు సంవత్సరాల నుండి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నదని, మనస్థాపంతో జీవితపైవిరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డట్లు వివరించారు. మృతురాలి కొడుకు అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్ జన్మదిన వేడుకలు



కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 3:కాల్వ శ్రీరాంపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు చిలువేరి సంపత్ కుమార్ జన్మదిన వేడుకలను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు వసతిగృహంలోని విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారుఆసుపత్రిలోని రోగుల కు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఉప్పుల కుమార్ తోట శ్రీధర్ గరిడే కిషన్ పూరెల్ల దిలీప్ దాసరి కృష్ణ కొత్తగట్టు నాగరాజు కారుపాకల శంకర్ సంపంగి తిరుపతి మంద రాకేష్ గరిగంటి రాంబాబు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- పలు సంఘాలకి ప్రొసీడింగ్ పత్రాల అందజేత
- రాష్ట్ర నాయకులు చిట్నేని రఘు

మల్లాపూర్ ఆగస్టు 03,(ప్రజాజ్యోతి):రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర నేత చిట్నేని రఘు అన్నారు. మండలంలోని ముత్యంపేట, మల్లాపూర్,పాత ధామ్ రాజ్ పల్లి,వాల్గొండ, గ్రామాల్లో పలు సంఘ భవనాల నిర్మాణాలకు



ఎంపీ ల్యాండ్స్ కింద మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సంఘాల సభ్యులకు ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేసి అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరిబాబు, మండలాధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి,మండల ఇంచార్జీ వడ్డెపల్లి శ్రీనివాసన్, బీజేవైఎం మండలాధ్యక్షుడు పందిరి నాగరాజ్,జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మీ,నాయకులు లవంగ శివ, నర్సారెడ్డి,గజ్జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# 3 కోట్ల 17 లక్షల మంది ప్రజలకు నెలకు 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం సరఫరా

**నారాయణపూర్ రిజర్వాయర్ భూసేకరణ నిధులు ఆగస్టు నెలలో మంజూరు**

**బనకచర్ల ప్రాజెక్టు ను అన్ని దశలలో అడ్డుకుంటాం**

**రామడుగు మండల కేంద్రం లోని చొప్పదండి నియోజకవర్గానికి సంబంధించి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి ఉత్తమ్**

**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**



కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 03,(ప్రజాజ్యోతి): 3 కోట్ల 17 లక్షల మంది ప్రజలకు నెలకు 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.ఆదివారం రామడుగు మండలంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, బీసి రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ**:నారాయణ పూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణానికి భూ సేకరణ చేసేందుకు అవసరమైన నిధులను ఆగస్టు నెలలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరి నది జిల్లాలో చొప్పదండి నియోజకవర్గానికి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తుందని ఏపి మంత్రి నారా లోకేష్ ప్రకటించారని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి తాను బనకచర్ల ప్రాజెక్టు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మిగులు జలాల పై తెలంగాణ రాష్ట్రానికి ఉన్న వాటా ముందుగా తేలాలని అన్నారు.బనకచర్ల ప్రాజెక్టు పై గోదావరి వాటర్ మేనేజ్మెంట్ బోర్డు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, సి.డబ్ల్యు.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ అభ్యంతరాల మేరకు ఆ ప్రతిపాదనను తిరస్కరించడం జరిగిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో గోదావరి జలాల ట్రిబ్యునల్, ఏపీ పునర్విభజన చట్టం కు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని ఏపీ చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో, న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని అన్నారు.దేశంలో 28 రాష్ట్రాలలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో 84% జనాభా కు ఉచితంగా సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గం పరిధిలో 3 మండలాల్లో అదనంగా 5 వేల కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి అదనంగా 12,133 మంది పేదలకు రేషన్ అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దొడ్డు బియ్యం సరఫరా చేసేదని, ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు రాష్ట్ర వ్యాప్తంగా జారీ చేశామని , ప్రస్తుతం 98 లక్షల 58 వేల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. **జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి మాట్లాడుతూ,** పారదర్శకంగా రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ, ఉన్న కార్డులలో కొత్త పేర్లు నమోదు, మార్పులు చెర్పులు కలిపి మొత్తం 78 వేల ప్రజలకు కరీంనగర్ జిల్లాలో అదనంగా రేషన్ అందుతుందని అన్నారు. **చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ,** రామడుగు లో ఉన్న గాయత్రి పంప్ హౌస్ నుంచి నీటి లిఫ్టింగ్



ప్రారంభించి నీరు విడుదల చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. 80 నుంచి 90 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధార పడతారని గతంలో వైయస్సార్ ఎల్లంపల్లి నుంచి పైప్ లైన్ ద్వారా సాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు రచించి నారాయణ పూర్ రిజర్వాయర్ 90 శాతం పనులు పూర్తి చేశారని అన్నారు.గత పాలకులు పెండింగ్ 10 శాతం పనులు పూర్తి చేయకుండా మరుగున పడేశారని అన్నారు. నారాయణపూర్ రిజర్వాయర్ పెండింగ్ భూసేకరణ నిమిత్తం ప్రజా ప్రభుత్వం 43 కోట్లు మంజూరు చేయాలని అన్నారు. నారాయణ పూర్ రిజర్వాయర్ పూర్తి చేయడం ద్వారా చొప్పదండి, వేములవాడ నియోజక వర్గాల్లో వేల ఎకరాల ఆయకట్టు సాగు నీరు అందుతుందని అన్నారు. నారాయణపూర్ రిజర్వాయర్ కుడి కాల్వ, ఎడమ కాల్వ పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని అన్నారు.గత ప్రభుత్వం ఎప్పుడు పేదల సంక్షేమం కోసం కార్యక్రమాలు చేయలేదని అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం సరఫరా , రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం లో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులం విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదాల నివారణకై డ్రైవర్లకు శిక్షణ కార్యక్రమం




**జగిత్యాల టౌన్, ఆగస్టు03, (ప్రజాజ్యోతి):** జగిత్యాల్ డిపోలో ప్రమాదాల నివారణకై డ్రైవర్లకు శిక్షణ,రోడ్డుభద్రత పై అవగాహన కార్యక్రమంనిర్వహించి ప్రమాదాలుజరగకుండా ఉండాలనికార్యక్రమన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సెల్ఫోన్ మాట్లాడుతున డ్రైవింగ్ చేయరాదు మద్యం తాగి బస్సును నడపకూడదు ట్రాఫిక్ రూల్స్ పాటించుతూ డ్యూటీకి వచ్చేటప్పుడు ఏకాగ్రతతో రావాలి అని వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రమాదాల నివారణకు డ్రైవర్లు అందరూ కృషి చేయాలని డ్రైవర్లకు పలు సూచనలు చేశారు డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ బద్రి నాయక్. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు రామారావు ప్రమీల, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ రియాజ్ డిపో మేనేజర్ కల్పన, ఏఈఎం కవిత సేఫ్టీ వార్డెన్ ఎస్ జె రెడ్డి పాల్గొన్నారు.



## హెూటల్స్ ,చికెన్ సెంటర్ల లపై మున్సిపల్ అధికారులు తనిఖీలు జరిమానాలు

**- వ్యాపార యజమానులు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి**

**- కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్**





**కోరుట్ల,ఆగస్ట్ 03 ప్రజాజ్యోతి ప్రతినిధి:** పట్టణంలోని రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, చికెన్ సెంటర్లు లో తనిఖీలు నిల్వ ఉంచిన పదార్థాలు మరియు నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై మున్సిపాల్ అధికారులు తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు చికెన్ సెంటర్లు మరియు టిఫిన్ సెంటర్లు లకి అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ మరియు నిలువ ఉంచిన పదార్థాలు ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 13500/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు.దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు



విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది మరియు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి అని ఆయన తెలపడం జరిగింది. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్.డబ్ల్యూ.ఎం-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడును.ఈ తనిఖీలు సానిటరీ ఇన్స్పెక్టర్లు బాలే అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు మధు, రాహుల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది , రమేష్,హేమంత్, మరియు జవాన్ రమేష్ మరియు రాజేష్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఫ్రెండ్ షిప్ డే వేడుకలు

**దామెర, ఆగష్టు 03 (ప్రజాజ్యోతి):**
స్నేహితుల దినోత్సవం రోజున పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా దామెర పాఠశాలలో 1994 - 95 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఒక ప్రైవేటు రిసార్ట్లో స్నేహితుల దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. గత సంవత్సరం నుండి ప్రతి స్నేహితుల దినోత్సవం రోజు అందరూ కలుసుకొని స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకోవాలని గతంలోనే తీర్మానించుకొని ఆ తీర్మానం ప్రకారం ఈరోజు అందరూ కలుసుకొని ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు ఈ బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఒక సొసైటీ ని కూడా ఏర్పరచుకొనివిజయవంతంగాసొసైటీనిజరుపుకొనినడిపించుకుంటున్నారు . మీరు బ్యాచ్ లో పెట్టిన సొసైటీ విజయవంతంగా నడుస్తున్నది. ఈ వేడుకలలో వడ్డేపల్లి మోహన్, తుమ్మ శ్రీనివాస్, అల్లాడి రాజేందర్, దామెర కుమారస్వామి, దామెర ప్రవీణ్, మీరు శివ, అంబాల కృష్ణ, సంతోష్, జన్మత, రాధిక, రజిత, సుకిని రాజేశ్వరి, సుష్మ, స్వరూప, కృష్ణవేణి, ఎడ్ల రమేష్, ప్రమోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువత సమాజ సేవలో ముందుండాలి

**డాక్టర్ విజయచందర్ రెడ్డి**

**దామెర,ఆగష్టు03(ప్రజాజ్యోతి):**
యువత సమాజ సేవలో ముందుండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయచందర్ రెడ్డి తెలిపారు. గణేష్ మండపం నిర్మాణానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రెడ్ క్రాస్ చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి ఆదివారం ఆర్థిక సహాయం అందించారు. దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల కోసం రైజర్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేయనున్న గణేష్ మండపం నిర్మాణం కొరకు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ డా. పెసరు విజయచందర్ రెడ్డి తమ వ్యక్తిగత విరాళంగా రూ. 5000 లను అందజేశారు. ఈ సహాయాన్ని కలసాని శివ, కలసాని గిరిధర్, పచిమట్ల ప్రశాంత్, కలసాని పవన్ కళ్యాణ్, రాకేష్ లకు అందజేశారు.

## శాశ్వత విజయ రహస్యం ఆత్మను కాపాడుకున్నవాడే నిజమైన విజేత

**-ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయ్ కుమార్ (సామాజిక విశ్లేషకుడు)**



**జగిత్యాల, ఆగస్ట్ 03, ప్రజాజ్యోతి:**
భగవద్గీత మనిషి జీవితానికి శాశ్వత మార్గదర్శి. యుద్ధరంగంలో అర్జునుడు విసిగిపోయినపుడు శ్రీకృష్ణుడు చెప్పిన గీతాసారం నేటికీ మానవజీవన దిక్సూచి. భగవద్గీత 2.22లో ఇలా చెప్పబడింది: “వాసాంసి జీర్ణాని యథా విహాయ నవాని గృహ్ణాతి నరోపరాణి” ం పాత బట్టలు వదిలి కొత్త బట్టలు ధరించుకున్నట్లు, ఆత్మ శరీరాన్ని విడిచి కొత్త శరీరాన్ని స్వీకరిస్తుంది. ఇది మనకు గొప్ప పాఠాన్ని చెబుతోంది ం ధనం, కీర్తి, అధికారమంతా నశించేవేబీ కానీ ఆత్మ నిత్యమైనది. ప్రాపంచిక విజయాల కోసం ఆత్మను కోల్పోతే, ఆ విజయం శూన్యమే. గీతా మరో శ్లోకం 2.48 మనకు జీవన విధానాన్ని చెబుతుంది: “యోగస్థః కురు కర్మాణి సంగం త్యజ్య ధనంజయ, సిద్ధ్యసిద్ధ్యోః సమో భూత్వా సమత్వం యోగ ఉచ్యతే.” ం యోగచేతనతో, ఫలాసక్తిని విడిచిపెట్టి, విజయాపజయాల్లో సమత్వంతో కర్తవ్యాన్ని చేయిబీ అదే యోగం. ఈ గీతా సారమే మన జీవితం యొక్క హృదయరూపం: ఆత్మశుద్ధి, ఆత్మస్వేచ్ఛను కోల్పోకపోవడం జీవితానికి నిజమైన విజయము.ఈ తాత్వికత ఇతర మతాల బోధనల్లో కూడా ప్రతిధ్వనిస్తుంది. బుద్ధుడు హెచ్చరిస్తూ చెప్పారు: “తన స్వంత మనస్సుని జయించని వాడికి ప్రపంచ విజయం శూన్యమే.” జైన ధర్మం సత్యం, అహింస, తపస్సుతో ఆత్మ శుద్ధిని ప్రధానంగా చూసింది. సిక్కు గురుబాణీలు కూడా ధన, లోభం, అహంకారం మన ఆత్మను బానిసల్ని చేస్తాయని హెచ్చరిస్తాయి. క్రైస్తవ బైబిల్ లోనూ అదే ప్రశ్న: “ప్రపంచమంతా గెలిచినా, తన ఆత్మను కోల్పోయిన మనిషికి లాభమేమిటి?” (మత్తయి 16:26). ఈ ప్రశ్న మానవ చరిత్రంతా ప్రతిధ్వనిస్తూ వచ్చింది.భారతీయ రాజ్యాంగం ప్రతి పౌరునికి జీవన హక్కు (ఆర్టికల్ 21) ప్రసాదించింది. ఇది కేవలం శారీరక జీవనం మాత్రమే కాదుబీ మానసిక, ఆధ్యాత్మిక, వ్యక్తిత్వ పరిపుష్టికి సంబంధించినది. కానీ నేటి సమాజంలో డబ్బు, అధికారం, కీర్తి కోసం మనిషి తన ఆత్మను తాకట్టు పెడుతున్నాడు. అవినీతి నిరోధక చట్టాలు (భారతీయ శిక్షాస్మృతి పాత సెక్షన్లు 7, 8, 13బీ ప్రస్తుతం భారతీయ న్యాయసంహిత 2023లో సమ్మిళితమైనవి) మనకు హెచ్చరిక. లంచం తీసుకోవడం అంటే ఆత్మ విలువను కోల్పోవడం. మానవ విక్రయం నిరోధ చట్టం (2000) చెబుతున్నది ం శారీరక, మానసిక బానిసత్వం అంటే ఆత్మపై అత్యాచారం. మానసిక ఆరోగ్య హక్కు చట్టం (2017) కూడా ప్రతి మనిషి ఆత్మ ప్రశాంతంగా జీవించేందుకు హక్కు కల్పిస్తుంది. ధనం, పదవి కోసం మతం మారటం కూడా ఆత్మ విక్రయమే.ఈ గ్లోబల్ విలేజ్ అయిన పోటీ ప్రపంచంలో విద్యా వ్యవస్థ వాణిజ్యీకరణకు లోనవుతోందిబీ మార్కులు, డిగ్రీలు మార్కెట్ వస్తువులుగా మారిపోతున్నాయి. తల్లిదండ్రులు, మంచి ఆశలు పెట్టుకొని కూడా ఫలితాల ఒత్తిడి ద్వారా తమ పిల్లలలో స్వీయ అహంకారం, తక్షణ ఫలితాలకు ఆరాటం, ఆత్మ సమతుల్యత కొరత పెరుగుతోంది. అంతే కాదు, నైతికంగా నిలబడ్డ ఉపాధ్యాయుడు తన బాధ్యతలు నిర్వర్తించాలనుకుంటున్నపుడు, విద్యార్థి యూనియన్లు, కొన్నిసార్లు తల్లిదండ్రులు, స్థానిక పోలీస్, ప్రెస్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ఇలాంటి నైతిక ఉపాధ్యాయుడిపై ప్రశ్నలు, ఒత్తిళ్లు, విచారణలు, అవగాహనా లోపాలు సృష్టిస్తుంటాయి. నిజంగా సరైనది చెప్పే వారికి అవమానం, వ్యతిరేక ప్రచారం ఏర్పడుతుంది. ఇలాంటి స్థితులలో ఉపాధ్యాయుడు గీతా చెప్పిన యోగస్థ భావనతో సమత్వాన్ని పాటిస్తూ, ఫలాన్ని కాకుండా ధర్మాన్ని దృష్టిలో పెట్టుకొని పని చేస్తేనే సమాజానికి, యువతకు సచ్చిత్తుని బోధన సరైనదిగా నిలవగలదు.ధర్మశాస్త్రం చెబుతున్నది సులభమే ం “ధర్మో రక్షతి రక్షితః” (మనుస్మృతి 8.15) ం ధర్మాన్ని కాపాడితే, అదే మన ఆత్మను కాపాడుతుంది. ప్రాపంచిక విజయాల కోసం ఆత్మను కోల్పోతే, చివరికి మిగిలేది శూన్యమే. ప్రపంచమంతా గెలిచినా, తన ఆత్మను కోల్పోయిన మనిషికి లాభమేమిటి? ప్రాపంచిక సంపద అంతా లబ్ధి కాదుబీ ఆత్మ స్వేచ్ఛ, ఆత్మశుద్ధి మించినది మరొకటి లేదు. ఇదే భారతీయ ధర్మం, గీతా సారం, ప్రపంచ తాత్వికత అందించే శాశ్వత సందేశం.